

A COMMUNITY FESTIVAL SPECIAL

# Why We Celebrate Together

Ganesh Chaturthi through a child's eyes

వినాయక చవితి

FIRST, WE PAUSE

# Why do we begin with Ganesha?

## Before a new lesson, a journey, or a celebration, many families remember Ganesha.

He is loved as the remover of obstacles. Beginning with Ganesha is a way of saying: *Let us slow down, listen carefully, and start with a good heart.*

A good beginning belongs to everyone.

Ganesha stands at the doorway, welcoming us into something new.

LOOK CLOSELY

# What can Ganesha teach us?

### Big ears

Listen before speaking. Every person has something worth hearing.

### One tusk

Keep going when a plan changes or something is imperfect.

### A little mouse

Our minds can dart everywhere. Patience and practice help us guide them.

### A round belly

Make room for life's many experiences-the happy, hard, sweet, and surprising.

> Good neighbors know how to listen.

Families and traditions explain Ganesha's form in different ways. These are a few simple ideas for children to think about.

OUR LIVING TRADITION

# Six days together

6 Ridgemoor is one part of the wider Garner community. For six days, families and neighbors gather for poojas, share a potluck, and cheer one another through cricket, pickleball, and tennis.

### We pray

Some lead. Some follow. Some simply stand quietly and learn.

### We play

Teams compete, but neighbors cheer for effort, courage, and good spirit.

### We cook

Every dish carries a family's taste, story, and generosity.

### We help

Many hands decorate, organize, serve, clean, welcome, and care.

The joy is seeing everyone bring the celebration to life together.

MANY DOORS INTO ONE CELEBRATION

# Many ways to belong

A festival can hold many kinds of participation. One child may love the pooja. Another may wait all week for cricket. Someone may help arrange flowers. Someone else may bring their best potluck dish.

What matters is that we notice one another, make room for one another, and leave the community stronger than we found it.

LISTEN · WELCOME · PLAY FAIR · SHARE · HELP · LEARN · CELEBRATE

> Tradition stays alive when every generation finds a way to carry it together.

CLAY, RAIN, AND RETURN

# Why is Ganesha made of clay?

Ganesh Chaturthi arrives during the rainy season. Families have traditionally shaped Ganesha from clay, the same earth softened by the monsoon.

For a little while, the clay has a face. We decorate it, offer flowers and food, and gather around it. When unpainted natural clay is returned to water responsibly, it softens and becomes earth again.

Make.
Care.
Let go.

Let the celebration leave love and memories behind, with as little waste as possible.

A SMALL COMMUNITY CHALLENGE

# How will you bring people together?

### At the games

Invite someone new onto your team. Cheer every good play, whoever makes it.

### At the potluck

Ask someone about their dish. Learn the story or memory behind it.

### At the pooja

Listen with curiosity. Help a younger child understand what is happening.

### Afterward

Pick up, clean up, thank a volunteer, and leave the space beautiful.

> My promise: I will help one person feel welcome this Ganesh Chaturthi.

అందరం కలిసి ఆనందంగా జరుపుకుందాం

ముందుగా ఒక క్షణం ఆగుదాం

# మనం గణేశుడితో ఎందుకు ప్రారంభిస్తాం?

కొత్త పాఠం, కొత్త ప్రయాణం, లేదా కొత్త వేడుక మొదలుపెట్టే ముందు కుటుంబాలు గణేశుడిని స్మరిస్తాయి.

ఆయనను విఘ్నాలను తొలగించేవాడిగా ప్రేమిస్తాం. గణేశుడితో ప్రారంభించడం అంటే: కొంచెం ఆగి, శ్రద్ధగా విని, మంచి మనసుతో మొదలుపెడదాం అని చెప్పుకోవడం.

మంచి ప్రారంభం అందరిదీ.

అందుకే గణేశుడు గడప దగ్గర నిలబడి, కొత్తదానిలోకి మనల్ని ఆహ్వానిస్తాడు.

దగ్గరగా చూద్దాం

# గణేశుని రూపం మనకు ఏమి నేర్పుతుంది?

### పెద్ద చెవులు

మాట్లాడే ముందు వినాలి. ప్రతి ఒక్కరి మాటలో తెలుసుకోవాల్సింది ఉంటుంది.

### ఏకదంతం

ఏకాగ్రతతో ఉండాలి. మంచి పని చేయడానికి మనం పరిపూర్ణంగా ఉండాల్సిన అవసరం లేదు.

### చిన్న ఎలుక

మనసు అటూ ఇటూ పరుగెడుతుంది. ఓర్పు, సాధన దానికి దారి చూపుతాయి.

### పెద్ద పొట్ట

జీవితంలోని సంతోషం, కష్టం, తీపి, ఆశ్చర్యం అన్నిటికీ మనసులో చోటివ్వాలి.

> సమాజంలో నిజమైన బలం ఉన్నవాడు శ్రద్ధగా వినడం కూడా తెలిసినవాడు.

ఇవి ఆలోచించడానికి సహాయపడే భావాలు. గణేశుని రూపాన్ని కుటుంబాలు, సంప్రదాయాలు వేర్వేరుగా వివరించవచ్చు.

మన జీవంతమైన సంప్రదాయం

# కలిసి గడిపే ఆరు రోజులు

6 రిడ్జ్‌మూర్ విస్తృత గార్నర్ సమాజంలో ఒక భాగం. ఆరు రోజుల పాటు కుటుంబాలు, పొరుగువారు పూజలకు వస్తారు, పాట్‌లక్‌లో భోజనం పంచుకుంటారు, క్రికెట్, పికిల్‌బాల్, టెన్నిస్ ఆటల్లో ఒకరినొకరు ఉత్సాహపరుస్తారు.

### కలిసి పూజిస్తాం

కొందరు ముందుండి నడిపిస్తారు. కొందరు అనుసరిస్తారు. మరికొందరు ప్రశాంతంగా గమనించి నేర్చుకుంటారు.

### కలిసి ఆడుతాం

జట్లు పోటీపడతాయి. కానీ మంచి ఆట, ధైర్యం, క్రీడాస్ఫూర్తిని అందరం మెచ్చుకుంటాం.

### కలిసి వండుతాం

ప్రతి వంటకంతో ఒక కుటుంబపు రుచి, జ్ఞాపకం, ఉదారత మన ముందుకు వస్తాయి.

### కలిసి సహాయం చేస్తాం

అలంకరణ, నిర్వహణ, వడ్డింపు, శుభ్రత, ఆహ్వానం - ఎన్నో చేతులు కలిసి పనిచేస్తాయి.

అందరూ కలిసి ఈ వేడుకకు జీవం పోయడం చూడటమే ఆనందం.

ఒకే వేడుకలో ఎన్నో ప్రవేశద్వారాలు

# కలిసిపోవడానికి ఒకే మార్గం ఉండదు

ఒక పండుగలో ఎన్నో విధాలుగా పాల్గొనవచ్చు. ఒక చిన్నారికి పూజ అంటే ఇష్టం ఉండవచ్చు. మరొకరు క్రికెట్ కోసం వారమంతా ఎదురుచూడవచ్చు. ఎవరో పూలు అమర్చవచ్చు. ఇంకొకరు తమ ఇంటి ప్రత్యేక వంటకం తీసుకురావచ్చు.

మనం ఒకరినొకరు గమనించడం, ప్రతి ఒక్కరికీ చోటివ్వడం, వచ్చినప్పటికంటే మరింత బలమైన సమాజాన్ని వదిలి వెళ్లడం ముఖ్యం.

**వినండి** · **ఆహ్వానించండి** · **న్యాయంగా ఆడండి** · **పంచుకోండి** · **సహాయం చేయండి**

> ప్రతి తరం కలిసి మోసుకెళ్లే మార్గాన్ని కనుగొన్నప్పుడు సంప్రదాయం జీవిస్తుంది.

మట్టి, వాన, తిరిగి కలిసిపోవడం

# గణేశుడిని మట్టితో ఎందుకు చేస్తారు?

వినాయక చవితి వర్షాకాలంలో వస్తుంది. సంప్రదాయంగా గణేశుడిని సహజమైన మట్టితో చేస్తారు - వానకు మెత్తబడిన అదే భూమి.

కొంతకాలం ఆ మట్టికి ఒక రూపం ఉంటుంది. దాన్ని అలంకరిస్తాం, పూలు, ఆహారం సమర్పిస్తాం, చుట్టూ చేరుతాం. తరువాత అది నీటిలో కలిసి మళ్లీ భూమిగా మారుతుంది.

రూపమివ్వు.
ఆదరించు.
వదిలిపెట్టు.

అందమైన వేడుక ప్రేమను, జ్ఞాపకాలను మిగల్చాలి - వ్యర్థాన్ని కాదు.

# నువ్వు అందరినీ ఎలా దగ్గర చేస్తావు?

### ఆటల దగ్గర

కొత్తగా వచ్చిన వారిని నీ జట్టులోకి ఆహ్వానించు. మంచి ఆట ఎవరిదైనా చప్పట్లు కొట్టు.

### పాట్‌లక్ దగ్గర

వారి వంటకం గురించి అడుగు. దాని వెనుక ఉన్న కథ లేదా జ్ఞాపకాన్ని తెలుసుకో.

### పూజ దగ్గర

ఆసక్తిగా విను. చిన్నవారికి ఏమి జరుగుతోందో అర్థం చేసుకునేలా సహాయం చేయి.

### వేడుక తరువాత

సామాను సర్దు, ప్రదేశాన్ని శుభ్రం చేయి, ఒక వాలంటీర్‌కు కృతజ్ఞత చెప్పు.

> నా మాట: ఈ వినాయక చవితికి కనీసం ఒకరు స్వాగతించబడ్డామని అనుభవించేలా చేస్తాను.

అందరం కలిసి ఆనందంగా జరుపుకుందాం



FROM OUR HOMES TO OUR WHOLE NEIGHBORHOOD

# May every good beginning bring us closer.

Created as a festival-day companion to *Mana Pandagalu*.
With gratitude to every family and volunteer who helps a community gather.